బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బీమా చెక్కును అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ గోపాల్‌రెడ్డి

మిడ్జిల్, జూన్ 15 : గ్రామీణ బ్యాంక్‌లు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ గోపాల్‌రెడ్డి కోరారు. మండలంలోని దోనూర్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితబీమా, మొబైల్ బ్యాంకింగ్, బ్యాంక్ మిత్ర, రూపే ఏటీఎం కార్డు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, సురక్ష బీమా, అటల్‌పెన్షన్ యోజనపై అవగాహన కల్పించారు. దోనూర్ శివలింగం కొన్నిరోజుల కిందట ప్రమాదవశాత్తు మరణించగా, బీమా ఉండడంతో అతడి కుటుంబ సభ్యులకు రూ.20లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మిడ్జిల్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్, నాయకులు రవి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

జడ్చర్లటౌన్, జూన్ 15 : కులమతాలకు అతీతంగా పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో శనివారం జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి మాట్లాడారు. అన్ని మతాల వారందరూ కలిసి పండుగలను జరుపుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసుశాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. అనవసర పుకార్లను నమ్మొద్దని, అనుమానితుల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసుశాఖ తరపున తీసుకుంటున్న ముందస్తు చర్యలను గురించి వివరించారు. అంతకుముందు వివిధ పార్టీల నాయకులు, మతపెద్దలు మాట్లాడారు. పట్టణంలో అన్ని మతాలకు సంబంధించిన పండుగలను సామరస్యంగా జరుపుకొంటున్నామని, ఇదే రీతిలో అందరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలని చెప్పారు. సమావేశంలో ఎస్సైలు చంద్రమోహన్, శివానంద్, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై దృష్టి సారించాలి

బీకేఎస్ మహిళా సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

నారాయణపేట, జూన్ 15 : రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుండాలని బీకేఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లావణ్యరెడ్డి అన్నారు. శనివారం జిల్లాలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంఘంలో చేర్చుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో మహిళలు ముఖ్య పాత్ర వహిస్తారన్నారు. రైతులు అధిక దిగుబడి అందించే వంగడాలు ఉత్పత్తి చేసి అధిక లాభాలు పొందే లా అవగాహన కల్పించాలన్నారు. రైతులు క్షణికావేశానికి లోనుకాకుండా భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం హైదరాబాద్ నుంచి వచ్చిన మహిళా సంఘం సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో బీకేఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా ఉపాధ్యక్షుడు బాలప్ప, కోశాధికారి అనంతరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు మల్లికార్జున్, వెంకటప్ప, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి

దామరగిద్ద, జూన్ 15 : నులి పురుగుల నివారణపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ నవనీత అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. పిల్లలు మట్టిలో ఆడుకొని శుభ్రం చేసుకోకుండా తినడం వల్ల నులిపురుగులు తయారవుతాయన్నారు. బహిరంగ మలవిసర్జన చేయరాదని, పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ నెల 20వ తేదీన మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తామన్నారు.

నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 15: టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమ స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోగా ఇవ్వాలని కలెక్టర్ రవినాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పరిశ్రమ ప్రోత్సాహక మండలి సమావేశంలో పరిశ్రమల అనుమతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్న పరిశ్రమ ప్రోత్సాహక కమిటీ ద్వారా జిల్లాలో టీఎస్ ఐపాస్ చట్టం–2014 ప్రకారం ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు వివిధ శాఖల ద్వారా జారీ చేయాల్సిన అనుమతుల పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే అనుమతులివ్వాలని ఆదేశించారు.

జిల్లాలో టీ ప్రైడ్ ద్వారా ఎస్సీ,ఎస్టీ ప్రోత్సాహికులకు నెలకొల్పిన ట్రాన్స్‌పోర్ట్ యూనిట్లకు పెట్టుబడి రాయితీని కలెక్టర్ మంజూరు చేశారు. ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్‌లో ఎస్సీలకు 13 మందికి, ఎస్టీలకు 45 మందికి, పీహెచ్‌సీ కేటగిరికి చెందిన ఇద్దరికి పెట్టుబడి సబ్సిడీ మంజూరు చేశారు. సమావేశంలో పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్ బాబురావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, భూగర్భ జలవనరుల శాఖ డీడీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ చెక్‌పోస్టు వద్ద ఆవుల పట్టివేత

బాలానగర్, జూన్ 15 : జాతీయ రహదారిపై బాలానగర్ చెక్‌పోస్టు వద్ద శనివారం రాత్రి పోలీసులు భారీగా ఆవులను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నారు. కావేరమ్మపేట, పెబ్బేరు తదితర ప్రాంతాల నుంచి ఆవులను తరలిస్తున్న సుమారు 20కి పైగా వాహనాలను ఎస్సై తిరుపాజీ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వందలాదిగా ఆవులను తరలిస్తున్న విషయం గమనించిన గ్రామంలోని యువకులు బక్రీద్ పండుగ నేపథ్యంలోనే ఆవులను తరలిస్తున్నారని ఆరోపిస్తూ వాహనాలను అడ్డంగించి జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న జడ్చర్ల గ్రామీణ సీఐ నాగార్జునగౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను చెదరగొట్టారు. సీఐ నాగార్జునగౌడ్ మాట్లాడుతూ పట్టుబడిన వాహనాల్లోని ఆవులకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించగా, పెబ్బేరులో డాక్టర్లు సర్టిఫికెట్ ఇచ్చినట్లు గుర్తించామని తెలిపారు. అక్రమంగా తరలించడం వాస్తవమైతే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని వివరించారు.

జీహెచ్‌ఎంకు సన్మానం

మక్తల్, జూన్ 15: మండలంలోని కర్ని జెడ్పీ ఉన్నత పాఠశాలకు శనివారం నూతన జీహెచ్‌ఎంగా వెంకటయ్య రావడంతో అధ్యాపక బృందం, పీఆర్‌టీయూ నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.

బాధ్యతలు చేపట్టిన హెచ్‌ఎంలు

దామరగిద్ద, జూన్ 15 : మండల కేంద్రంతోపాటు కానుకుర్తి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలకు నూతన ప్రధానోపాధ్యాయులుగా అన్నపూర్ణ, అశోక్‌లను శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు సన్మానించారు.

ధరణి దరఖాస్తుల పరిశీలన

మూసాపేట, జూన్ 15: ధరణి దరఖాస్తుల పరిష్కారం కోసం మూసాపేట తాసీల్దార్ బ్రహ్మంగౌడ్ చర్యలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం పది రోజుల్లో ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశాలిచ్చినట్లు సమాచారం.

దీంతో ప్రత్యేక కార్యాచరణగా తీసుకొని పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను తాసీల్దార్ పరిశీలిస్తున్నారు. మండలంలో 78 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

దవాఖానలో సమయపాలనేదీ?

మాగనూర్‌లోని ప్రభుత్వ దవాఖానలో వైద్య సిబ్బంది లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

మాగనూరు, జూన్ 15 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో వైద్యులు లేక రోగులు వైద్యం కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఏదైనా ఆపద వచ్చి దవాఖానకు వస్తే వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సాయంత్రం విధులు నిర్వహించేవారు 4గంటలకు దవాఖానకు రావాల్సి ఉండగా, 5:30 గంటలైనా రాకపోవడంతో రోగులు చేసేదిలేక వెనుదిరుగుతున్నారు. ప్రైవేటు దవాఖానకు వెళ్లలేని పేదలు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించి వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



వైద్యుల కోసం దవాఖాన వద్ద వేచి చూస్తున్న రోగులు

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

జడ్చర్ల టౌన్, జూన్ 15 : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ రాజయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వెంకటేశ్, మహేష్, కేశవులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రూ.26వేలు కనీస వేతనంతోపాటు ఈపీఎఫ్ డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయకుమార్, కృష్ణ, యాదయ్య, కరీం, అంజమ్మ, విద్యాసాగర్, రాజు, నర్సింహులు, ఇందిరమ్మ, స్వరూప, సరిత, భీమమ్మ, కొండమ్మ, గణేశ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, జూన్ 15: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జపాన్‌లో పనిచేయడానికి టీవోఎంసీవోఎం శిక్షణకు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మహ్మద్ జానీపాషా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎఉం డిప్లొమా, పారామెడికల్, ఫార్మా అభ్యర్థులు 22–30 సంవత్సరాల వయసు గలవారు నమోదిత కళాశాలల నుంచి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జపనీస్ భాషపై, జపాన్‌లో పనిచేసేందుకు వృత్తి పరమైన శిక్షణను హైదరాబాద్‌లో అందిస్తారన్నారు. ఇతర వివరాలకు WWW.TOMCOM.TELANGANA.GOV.INవెబ్‌సైట్‌లో గానీ, 9951909863, 6302292450, 95739 45684 ఫోన్‌నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మొక్కజొన్న క్వింటా రూ.2,447

జడ్చర్ల, జూన్ 15: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో క్రయవిక్రయాలు జోరుగా సాగుతున్నాయి. శనివారం మొక్కజొన్నకు అత్యధికంగా క్వింటా రూ. 2,445ధర పలికింది. 215క్వింటాళ్ల ఆర్‌ఎర్‌ఆర్ ధా న్యం అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,296 ధర పలికింది. కనిష్ఠంగా రూ.2,070, మధ్యస్థంగా రూ.2,189 ధర పలికింది. 36క్వింటాళ్ల హంసరకం ధాన్యం అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.1,975ధర పలికింది.

ఉపకార వేతనానికి విద్యార్థి ఎంపిక

బాలానగర్, జూన్ 15 : స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి విక్రమ్ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వం అందించే ఉపకార వేతనానికి ఎంపికైనట్లు హెచ్‌ఎం శంకర్ తెలిపారు. ఈ విద్యార్థికి ప్రభుత్వం నాలుగేండ్ల పాటు ఏటా రూ.12వేలు ఆర్థికసాయం అందజేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విజయలక్ష్మి, పద్మావతి, అయ్యప్పరెడ్డి, చెన్నయ్య, శ్రీధర్‌రెడ్డి, చంద్రకాంత్, మెర్సీ, ప్రసన్నలక్ష్మి విద్యార్థి విక్రమ్‌ను అభినందించారు.

పీహెచ్‌సీలో క్లీన్ అండ్ గ్రీన్

భూత్పూర్, జూన్ 15: మూడో శనివారం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు క్లీన్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పీహెచ్‌సీ గదులను, పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అబ్దుల్ రబ్బు, జహిరోద్దీన్, స్టాఫ్ నర్స్ స్వాతి పాల్గొన్నారు.

ఉర్దూ మీడియం అభ్యర్థులకు శిక్షణ

పాలమూరు, జూన్ 15 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ ప్రవేశ పరీక్ష రాయడానికి ఉర్దూ మీడియం అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రధానాచార్యుడు మహ్మద్ మేరాజుల్లా ఖాన్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, 1-09-2024 నాటికి 17ఏండ్ల వయస్సు కలిగి ఉండాలని సూచించారు. ఇతర వివరాలకు 9949993714 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kammari Shiva Chary S/o K. Jambaiah, age 35 years, Occ: Business, R/o H.No. 2-76/3, LB Colony, Makthal town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

(1) Residential plot bearing No.64 admeasuring 150 Sq.Yrds., out of Sy.No.60/a & 61/A/e, situated at Pragathi Township, Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** Plot No.63, **West:** Plot No.65, **North:** Plot No.92, **South:** 20 Ft. wide road.
(2) Residential plot bearing No.66 admeasuring 150 Sq.Yrds., out of Sy.No. 60/a & 61/A/e, situated at Pragathi Township, Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** Plot No.65, **West:** Plot No.67, **North:** Plot No.90, **South:** 20 Ft. wide road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు D. Ramesh Goud S/o D. Narsimulu Goud, age 43 years, Occ: Business, R/o H.No.2-24/a, Lagacherla Village, Bomraspet Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower,** (1) Smt. D. Surekha W/o D.Ramesh Goud, age 43 years, Occ: Business, R/o H.No.2-24/A, Lagacherla Village, Bomraspet Mandal, Mahabubnagar Dist., (2) K. Chandrashekar Goud S/o K. Venkatramaiah, age 68 years, Occ: Business, R/o H.No.3-10, Bichal Vil, Doulthabad Mndl., Mahabubnagar Dist., **Co-Borrowers / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The residential house bearing H.No.21-21/4, constructed in plot bearing No.33, admeasuring 100 Sq.Yrds., out of Sy.No.1799/A, Kosgi Municipality, Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Plot No.32, **West:** Plot No.34, **North:** 40 Ft CC Road, **South:** 5 Ft. Seri.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు

మాట్లాడుతున్న ఏవో నర్సింగరావు

నారాయణపేట టౌన్, జూన్ 15 : మీ సేవ కేంద్రాల్లో నిర్వాహకులు అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కార్యాలయ ఏవో నర్సింగరావు, ఎల్‌డీఎం విజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో మీ సేవా నిర్వాహకులు, పల్లె సమగ్ర సేవ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వచ్చే నెల నుంచి క్యూ ఆర్ స్కాన్ ద్వారా స్కాన్ చేసి పేమెంట్ చేసేలా సర్వీసులు అప్‌డేట్ అవుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో పల్లె సమగ్ర సేవలు మళ్లీ అందుబాటులోకి వస్తాయన్నారు. నిర్వాహకులు నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని నివృత్తి చేశారు. సమావేశంలో మీ సేవ డీఎం రామ్మోహన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE
★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999. NT-16-All

WANTED
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504. NT-97639-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★SIFEL MINERALS PVT. LTD. Vacancies at Thirumalaiahpally (V), Bhoothpur, Telangana. 1.Industrial Electrician for Minor Factory Repairs, 2. Accountant for GST Billing, Sales Record maintenance and reporting. Ph: 9118126666. NT-333883

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఎంపీని కలిసిన రైతు సంఘం నాయకులు

నవాబుపేట, జూన్ 15 : మండలంలోని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు శనివారం పాలమూరు ఎంపీ డీకే అరుణను కలిశారు. ఎంపీగా గెలిచిన సందర్భంగా మహబూబ్‌నగర్ ఆమె నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, కార్యదర్శి నరేందర్‌రెడ్డి, సంఘం నాయకులు గజేందర్‌గౌడ్, రామ్మోహన్‌రెడ్డి, రాఘునందన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నీలకంఠరెడ్డి, ఆంజనేయులు, రాములు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ

జడ్చర్ల టౌన్, జూన్ 15 : ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం బాదేపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద సొసైటీ అధ్యక్షురాలు బాలామణి వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో వృద్ధాప్యం ఉంటుందని, వృద్ధులను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో లత, గోపాల్‌గౌడ్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

వృద్ధులపై వేధింపులు అరికట్టాలి..

నవాబుపేట్, జూన్ 15 : వయో వృద్ధులపై వేధింపులను అరికట్టాలని సీనియర్ సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి నాగభూషణం కోరారు. ప్రపంచ వయో వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వృద్ధులను ఎవరైనా వేధిస్తే చర్యలు తీసుకోవాలని తాసీల్దార్ నాన్యనాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు నర్సింహులు, వెంకటేశ్వరప్ప, విజయ్‌కుమార్, శివస్వామి, శేఖరయ్య, వెంకటయ్య, ఆనందం, పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

జడ్చర్ల (రాజాపూర్), జూన్ 15 : మండల కేంద్రంతోపాటు మండలంలోని కుత్నేపల్లి, ఈద్గాన్‌పల్లి, చెన్నవెల్లి గ్రామాల్లో శనివారం జాతీయ ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీలు నిర్వహించినట్లు ఎంపీవో భారతి తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 12గ్రామాల్లో తనిఖీలు చేపట్టామన్నారు.

లక్ష్మీనారాయణకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు

మక్తల్, జూన్ 15: పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును యూపీలోని మై ఇండియా మై ఫ్రెండ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో అందుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలోని దైవత్వాన్ని మేలుకొల్పేందుకు పుట్టపర్తి సాయిబాబా చూపిన మా ర్గంలో పయనించేందుకు సామాజిక కార్యక్రమాలు చేపట్టినందుకు అవార్డు అందజేసినట్లు తెలిపారు.

రాజమూరులో ఎంపీకి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

ఆలయాల్లో ఎంపీ ప్రత్యేక పూజలు

పాలమూరు, జూన్ 15 : మహబూబ్‌నగర్ లక్ష్మీ వేంకటేశ్వరస్వామిని పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ శనివారం దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరాజు, బీజేపీ నాయకులు, అర్చకులు ఉన్నారు.

చిన్నరాజమూర్‌లో..

దేవరకద్ర, జూన్ 15: మండల పరిధిలోని చిన్నరాజమూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయాన్ని శనివారం మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ దర్శించుకుని, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీ సహకారంతో పాలమూరు జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

మూసాపేట, జూన్ 15: అడ్డాకుల మండలం గుడిబండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు వాస ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి మృతునికి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీను, బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీనివాసులు, చిన్న, కృష్ణారెడ్డి, రాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఈఈని కలిసి సమస్యలు విన్నవించిన చైర్మన్



ఈఈని కలిసిన చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్, జూన్ 15: జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ క్వార్టర్‌లో ఈఈ శ్రావణ్ ప్రకాశ్‌ను శనివారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రం నుంచి గోప్లాపూర్ వరకు మంజూరైన బీటీరోడ్డు పనులను కొందరు కేసు వేసి పనులను నిలుపుదల చేశారు. పనులు ఆగి దాదాపు మూడేండ్లు అవుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇందుకు ఈఈ స్పందించి కోర్టు కేసును వెంటనే వెకెట్ చేయించి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బస్వరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

జేపీఎన్‌సీఈలో ప్రాంగణ ఎంపికలు

ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ సుజీవన్‌కుమార్

పాలమూరు,జూన్ 15 : స్థానిక జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం హైదరాబాద్‌కి చెందిన స్నేహ ఎలివేటర్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఎంపికల్లో ఇంజినీరింగ్ మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ విభాగాల విద్యార్థులు జూనియర్ సైట్ ఇంజినీర్ ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహించారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూలను నిర్వహించగా, ఆరుగురు ఎంపికయ్యారని కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి గురు రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ రవికుమార్, ప్రిన్సిపాల్ సుజీవన్‌కుమార్, కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ అభినందించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు గణేశ్, బలకీర్తి, ప్రేమ్, హరీశ్వర్‌రెడ్డి, నిశీల్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ సర్వే వేగవంతం చేయాలి

ధన్వాడ, జూన్ 15 : మిషన్ భగీరథ సర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా పశువైద్యాధికారి, ధన్వాడ మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు కోరారు. మందిపల్లి పాతతండాను సందర్శించి సర్వేను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు మిషన్ భగీరథ సర్వే పనులు వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, సనా తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో సీట్ల సంఖ్య పెంచాలి

ధన్వాడ, జూన్ 15 : ధన్వాడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మరికల్, ధన్వాడ కేజీబీవీ పాఠశాలల్లో అడ్మిషన్ లభించక చాలా మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ధన్వాడ కేజీబీవీలో 40 సీట్లకు 120 మంది, మరికల్ కేజీబీవీలో 40 సీట్లకు 250 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆయా పాఠశాలల్లో సీట్ల సంఖ్యను మరింత పెంచితే మరింత మందికి మేలు చేకూరుతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

ఈద్గాను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 15 : మహబూబ్‌నగర్ పట్టణంలోని వానగుట్ట ఈద్గాను శనివారం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి చైర్మన్ ఆనంద్‌గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం బక్రీద్‌ను పురస్కరించుకొని ఈద్గా వద్ద కావాల్సిన వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షబ్బీర్, నాయకులు ఉమర్, సిరాజ్, లక్ష్మణ్‌యాదవ్, మునీర్, పాషా, మోసిన్ పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ

కృష్ణ, జూన్ 15 : మండలంలోని ఖాన్‌దొడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా హెచ్‌ఎం శేఖర్ మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శివరాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సరస్వతి, మాజీ సర్పంచ్ జయలక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు ఉన్నారు.